నట్టనారాయణి

ఏమి సేయవచ్చునయ్య యేల సిగ్గువడేవు
కామినుల కేమిచ్చినా ఘనమౌను ఫలము ॥ పల్లవి ॥

కమ్మి యెవ్వతెచన్నులఁ గస్తూరి పూసితివో
వుమ్మడి నీమేన నంటివున్నది నేఁడు
ఇమ్ముల నింతలోఁ జూచి యేల తుడుచుకొనేవు
నెమ్మి నీచేసినచేఁత నిన్నే తగిలెను ॥ ఏమి ॥

పతిఁతి కెవ్వతెకును బాగా లొసఁగితివో
వుడివోని(క?) నీపుక్కిట నున్నది నేఁడు
అడరి తలఁచుకొని యట్టే వుమియఁజూచేవు
నడుమ నీవిచ్చినపుణ్యమే నిం(ని)న్నంటెను ॥ ఏమి ॥

శ్రీవేంకటేశ యెవ్వతెఁ జేరి వురమెక్కితివో
వోవల నీవురముపై నున్నది నేఁడు
ఆవిధాన నన్నేలితి వన్నిటికి మెచ్చేవు
కావించినవినోదము కడు నినుమడించె ॥ ఏమి ॥ 63 ॥

రామక్రియ

అయ నాయ నీయెమ్మె లటుండనీవే
నీయంత నీవెఱఁగవు నేనైనాఁ జెప్పేను ॥ పల్లవి ॥

వంతులకే పచ్చేవు వాసులెల్ల నెరపేవు
పంతములు చూపఁగ నాపాటిదానవా
మంతనాన నప్పటి నామగనితో నవ్వేవు
యెంతలేదే నీపగటు యేమి చెప్పేదే ॥ ఆయ ॥

చేతికిచ్చినవిడెము నేసి పుక్కిటఁ బెట్టుక
కాతరానఁ బెట్టీఁ [1]దమ్మకడ(డి?) దావికి
రాతిరెల్లా జాగరాలు రతి నెందోనేసి వచ్చి
యీతల నిద్రించీ మాయింటిలోనను ॥ ఎగ ॥

అద్దము నాచేఁ దెప్పించి యందనున్నసతిమోము
నిద్దమై తనమోముసీద చూచీనే
అద్దుక శ్రీవేంకటేశుఁ డల్లాకెమేనిగందము
ఉద్దండాన నాకాఁగిట నొనర నంటించీనే ॥ ఎగ ॥ 160

సాళంగనాట

సిగ్గుతోడ గొంకితేను చిక్కునా మగవాఁడు
డిగ్గెఁ గాఁగిలించుకొని పెనఁగినఁగాక ॥ పల్లవి ॥

పెదవిపై మాటలఁ బ్రియములు పుట్టునా
వుదుటుగుబ్బలఁ ఒత్తి నూఁదినఁగాక
సదరపుఁజెనకుల చవులు పుట్టీనా
సదమదముగ రతి సలిపినఁగాక ॥ సిగ్గు ॥

నెలవుల నవ్వితేనే చిత్తము గరఁగునా
సొలయుచు మోవిచవి చూపినఁగాక
ములువాఁడిచూపుల మోహములు వుట్టునా
లలిఁ దమ్ములముపొత్తు గలసినఁగాక ॥ సిగ్గు ॥

సరసములాడితేనే సంగాతా లెనయునా
సరుసఁ దనువు లొక్కజ(జం?) బైనఁ గాక
యిరవై శ్రీ వేంకటేశుఁ డింతలోనె విన్నుఁ గూడె
పరవుపైనే చాలునా పురమెక్కినఁగాక ॥ సిగ్గు ॥ 161

---

1. 'తమ్మకడదావికి' వా? 'తమ్మకడి' దావికి వా?

చేకొని నాచెప్పినట్టు నేసేటివాఁడవైతే
జోకలుగా నాపెదిక్కు మాడకుందుమా
నాకిచ్చినబాసతోడ నమ్మించినవాఁడవైతే
దాకొని యాపెపొందులు తలఁచక వుందుమా ॥ అందు ॥

మిక్కిలి నామీఁదను మేలుగలవాఁడవైతే
అక్కరతో నాపెకాని కందకుందుమా
యిక్కడ శ్రీవేంకటేశ యే నలమేలుమంగను
అక్కున నన్నుఁబెట్టితి వాకె నంటకుందుమా ॥ అందు ॥ 175

బౌళి

ఈకె గలిగివుండఁగా నింకా నొకరా నీకు
పైకొని పెండ్లాడితివి పదారువేలను ॥ పల్లవి ॥

కలికితనాల నాపె కతలుచెప్పనేరుచు
వలపులుచల్లుతా నవ్వఁగనేరుచు
మెలుపున వద్దనుండి మేను విసుకనేరుచు
తిలకించి చిటుకలు దియ్యనేరుచు ॥ ఈకె ॥

చక్కనిది జవరాలు సరసమాడనేరుచు
పక్కన మదిగరఁగఁ బాడనేరుచు
చక్కెరమోవి చూపి చవివుట్టించనేరుచు
మిక్కిలిరతుల నిన్ను మెప్పించనేరుచు ॥ ఈకె ॥

పొందినచిత్తమురాఁ గాఁపురముసేయనేరుచు
ముందుముందే వేఁడుకొని మొక్కనేరుచు
అందపుశ్రీవేంకటేశ అలమేలుమంగ యీకె
యుందె నిన్నుఁ గూడె నన్ను నేవించాఁ దా నేరుచు ॥ ఈకె ॥ 176

తటితోడ నాపె నీపాదములకు మొక్కఁగా
చిఱునవ్వేల దాఁచేవు శ్రీవేంకటేశ
యెఱఁగమా నీవావులు యే నలమేలుమంగను
గుఱిగాఁ గూడితి నేర్పు గూఁటఁబెట్టవచ్చును ॥ నీవే ॥ 291

భైరవి

ఎన్నిచందాలదానవే ఇంతిరో నీవు
ఇన్నేసి నేరుచుకొంటి విందరిలో నీవు ॥ పల్లవి ॥

నిక్కించేవు నీవురము నేఁడు నీపతియెదుట
పిక్కటిల్లి చన్నులిట్టె పెరిగీనటే
పక్కనఁ జెమట పూవుబంతినే అద్దుకొనేవు
చిక్కనినీసింగారము చిందీనటే ॥ ఎన్ని ॥

పొడవుగ నేడలేనిబోలుఁగొప్పు వెట్టితివి
నిడుపులు సాగీనటే నీనెరులు
మడుగుఁజీర మడిచిమడిచి కట్టుకొంటివి
తొడిఁబడఁ బిరుఁదిది దొడ్డాయనటవే ॥ ఎన్ని ॥

వెరగువడి యీతని వేమారుఁ జూచేవు
బెరసి నీకన్ను లింకాఁ బెద్దవౌనటే
పరగ నలమేల్మంగపతి శ్రీవేంకటేశుఁడు
మరిగి నన్నేలె నీకూ మగఁడయ్యీ నటవే ॥ ఎన్ని ॥ 292

నాగవరాళి

ఊరివారిగుణములు వొద్ది మాకేల చెప్పేవు
నేరిచిన ట్టాడిగాలు నేఁ జేసేఁగాక ॥ పల్లవి ॥

కలసిమెలసి నీతోఁ గాఁపురము సేసేవాని
తొలుతటిచేఁత లెంచి దూరనేఁటికి
చెలరేఁగి నీకు నిట్టె చెప్పినట్టు సేసేవాని
బలిమిని చొప్పులెత్తి పచ్చిపేయనేఁటికి ॥ వోజ ॥

నవ్వుతాఁ దెగడుతాను ననుపై వుండెడివాని
వువ్విళూర్ల మర్మాలెత్తి వొరయనేలే
చివ్వన నిచ్చకములే సేసుక నడచేవాని
రవ్వగా సిగ్గువరచి రచ్చ వేయనేఁటికే ॥ వోజ ॥

కన్నుసన్నలనే నిన్నుఁ గాఁగిట నేలినవాని
పిన్ననాఁటిసుద్దు లవి పేరుకోనేలే
యిన్నిటా శ్రీవేంకటేశుఁ డితఁడే మన్నించె నేఁడు
కిన్నెర మీఁట గోర గిలిగించ నేఁటికే ॥ వోజ ॥ 461

రేకు 878 పడవంజరం

కన్నవిన్నకొత్త గాదు కలికితన మీకెది
మన్ననలెల్లా నిచ్చి మందలించవయ్యా ॥ పల్లవి ॥

నానఁబెట్టి వెలవుల నవ్వు నీముందరఁ బోసి
కానుకలు వట్టీఁ గనకపుగుబ్బలు
సానఁబట్టినచూపుల జాజరలాడీని నీపై
పూనిననీయింతినేరుపులు చూడవయ్యా ॥ కన్న ॥

వాడిఁగట్టుకొని సిగ్గు లూరక నీపైఁ జల్లి
ముడుపులు గట్టిచ్చీని ముద్దుమాటలు
కడలేనిమురిపేల కంటుకముగ్గులు వెట్టీ
తడయక యీకెజాణతన మెంచవయ్యా ॥ కన్న ॥

కనుచూపులేకద కమ్మరఁగమ్మర లోలో
 పొనుగకుండా నాసలు పుట్టించేవి
వినుకలి యిదేకద వెక్కసమై వలపించి
 తనవోనితమకము దైలువారించేది ॥ఎవ్వ॥

ఆదేటిమాటలేకద ఆయములు సోఁకించి
 వేడుకలు మీఁదమీఁద వెలయించేవి
కూడినకూటమేకద గుణములు పెదరేఁచి
 వాడికలు నెలకొల్పి వసముచేసేవి ॥ఎవ్వ॥

సరసములివేకద సమ్మతులుగాఁ జేసి
 బిగుమకాఁగిటిలోనఁ బెనఁగించేవి
యిరవై శ్రీవేంకటేశుఁ డేలె నిన్ను నింతలోనె
 గొరబుగుబులేకద కొనలు సాగించేవి ॥ఎవ్వ॥ 191

రేకు 883 నాగవరాళి

చిత్తగించవయ్యా నన్ను చెలువుఁడవు
 బత్తిసేయఁగా వలపు పైకొనీని ॥పల్లవి॥

అదరి యెదమాటాడ నటు చెలి నంపేనంటే
 తడవనీయదు సిగ్గు తతిగొనీని
వొడఁబరచ నీయింటి కొగి నే వచ్చేనంటే
 తడఁబడీ నడుగులు తమకాసను ॥చిత్త॥

గక్కన నిన్ను నేఁ గాఁగిలించుకొనేనంటే
 అక్కజపు హారములు అడ్డమయ్యీని
చిక్కించుక నీకు నేఁడు చేతులెత్తి మొక్కేనంటే
 పక్కనఁ జన్నులమీఁద పయ్యెద జారీని ॥చిత్త॥

మందమగువలు మాటలాడుకోఁగా
కందువల నీకుఁ గతలాయ
సందడించి పైఁపైఁ జల్లు లమ్మఁగా
చిందుచు నీమేన జిరుకులాయ ॥ మాపొం ॥

నటన నందరును నవ్వులు నవ్వఁగా
గుటుక నీమోవి గురులాయ
తటుకున లోలోఁ దనువు లంటఁగా
జొటజొటఁ జెమటలు చొతుకులాయ ॥ మాపొం ॥

చెలరేఁగి యందరు సేవలు సేయఁగ
కలిమాయ శ్రీవేంకటవిభుఁడా
అలమేలుమంగనై ఆయము లంటఁగా
బలిమి వేడుకల గొబ్బునఁ బదనాయ ॥ మాపొం ॥ 554

## మేఁచబౌళి

అతఁడు నీకంటె జాణఁ డదెఱఁగవా
యేతుల కిన్నిటానేల యెలయించేవే ॥ పల్లవి ॥

చెక్కునఁ జేయిపెట్టుక వెలవుల నవ్వుకొంటా
వెక్కసము లేమాడేవే విభునివి
చిక్కనిచెమట గార సిగ్గులనుఁ దొప్పఁదోఁగి
చక్కనిమోమున నేమి సన్న సేసేవే ॥ అతఁ ॥

పొదిగి తప్పక చూచి బొమ్మల జంకించుకొంటా
కదిమెంతవారసేవే కాంతునిని
మదమున నుప్పొంగి మచ్చికల వెరగంది
పొదలుఁబన్నుల నెంత పూఁచి యదిమేవే ॥ అతఁ ॥

